# ఆదికాండము 4 వ అధ్యాయము

## కయీను - హేబెలు

1 ఆదాము తన భార్యయైన హవ్వను కూడినప్పుడు ఆమె గర్భవతియై కయీనును కని-యెహోవా దయవలన నేనొక మనుష్యుని
సంపాదించుకొన్నాననెను. 2తరువాత ఆమె అతని తమ్ముడగు, హేబెలును కనెను. హేబెలు గొఱ్ఱెల కాపరి; కయీను భూమిని సేద్య
పరచువాడు. 3కొంతకాలమైన తరువాత కయీను పొలముపంటలో కొంత యెహోవాకు అర్పణగా తెచ్చెను. 4హేబెలు కూడ తన మందలో
తొలుచూలున పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చెను. యెహోవా హేబెలును అతని యర్పణను లక్ష్యపెట్టెను; 5 కయీను
నుఅతని యర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు. కాబట్టి కయీనుకు మిక్కిలి కోపము వచ్చి అతడు తన ముఖము చిన్నబుచ్చు కొనగా
6యెహోవా కయీనుతో-నీకు కోపమేల? ముఖము చిన్నబుచ్చుకొని యున్నావేమి? 7నీవు సత్క్రియ చేసిన యెడల తలనెత్తు కొనవా?
సత్క్రియ చేయనియెడల వాకిట పాపము పొంచియుండును; నీ యెడల దానికి వాంఛ కలుగును నీవు దానిని ఏలుదువనెను.

**Chapter 4:** ***The birth, employment, and religion of Cain and Abel:*** 4:1 And Adam knew Eve his wife; and she conceived, and bare Cain, and said, I have gotten a man from the LORD. 4:2 And she again bare his brother Abel. And Abel was a keeper of sheep, but Cain was a tiller of the ground. 4:3 And in process of time it came to pass, that Cain brought of the fruit of the ground an offering unto the LORD. 4:4 And Abel, he also brought of the firstlings of his flock and of the fat thereof. And the LORD had respect unto Abel and to his offering: 4:5 But unto Cain and to his offering he had not respect. And Cain was very wroth, and his countenance fell. 4:6 And the LORD said unto Cain, Why art thou wroth? and why is thy countenance fallen? 4:7 If thou doest well, shalt thou not be accepted? and if thou doest not well, sin lieth at the door. And unto thee *shall be* his desire, and thou shalt rule over him.

## కయీను తన తమ్ముడైన హేబెలును చంపుట

8 కయీను తన తమ్ముడైన హేబెలుతో మాటలాడెను. వారు పొలములో ఉన్నప్పుడు కయీను తన తమ్ముడైన హేబెలు మీదపడి
అతనిని చంపెను. 9యెహోవా-నీతమ్ముడైన హేబెలు ఎక్కడున్నాడని కయీను నడుగగా అతడు - నే నెరుగను; నా తమ్మునికినేను
కావలివాడనా అనెను. 10అప్పుడాయన-నీవు చేసినపని యేమిటి? నీ తమ్ముని రక్తము యొక్క స్వరము నేలలోనుండి నాకు మొరపెట్టు
చున్నది. 11 కావున నీ తమ్ముని రక్తమును నీ చేతిలోనుండి పుచ్చుకొనుటకు నోరు తెరచిన యీనేల మీద ఉండకుండ, నీవు శపింప
బడినవాడవు; 12 నీవు నేలను సేద్యపరుచునప్పుడు అది తన సారమును ఇకమీదట నీకియ్యదు; నీవు భూమిమీద దిగులు పడుచు
దేశదిమ్మరివై యుందువనెను. 13 అందుకు కయీను - నా దోషశిక్ష నేను భరింపలేనంత గొప్పది. 14నేడు ఈ ప్రదేశము నుండి
నన్ను వెళ్లగొట్టితివి; నీ సన్నిధికి రాకుండ వెలివేయబడి దిగులుపడుచు భూమి మీద దేశదిమ్మరినై యుందును. కావున నన్ను
కనుగొనువాడెవడో వాడు నన్ను చంపునని యెహోవాతో అనెను. 15అందుకు యెహోవా అతనితో-కాబట్టి యెవడైనను కయీనును
చంపిన యెడల వానికి ప్రతి దండన యేడంతలు కలుగుననెను. మరియు ఎవడైనను కయీనునుకనుగొని అతనిని చంపక యుండునట్లు
యెహోవా అతనికి ఒక గురుతు వేసెను. 16అప్పుడు కయీను యెహోవా సన్నిధిలో నుండి బయలుదేరి వెళ్లి ఏదెనుకు తూర్పు దిక్కున
నోదు దేశములోకాపురముండెను. 17కయీను తన భార్యను కూడినప్పుడు ఆమె గర్భవతియై హనోకును కనెను. అప్పుడతడు ఒక
ఊరు కట్టించి ఆ ఊరికి తన కుమారుని పేరునుబట్టి హనోకను పేరు పెట్టెను. 18 హనోకుకు ఈరాదు పుట్టెను. ఈరాదు
మహూయాయేలును కనెను.మహూయాయేలు మతూషాయేలును కనెను. మతూషాయేలు లెమెకును కనెను.

***Cain murders Abel, The curse of Cain.*** :4:8 And Cain talked with Abel his brother: and it came to pass, when they were in the field, that Cain rose up against Abel his brother, and slew him. 4:9 And the LORD said unto Cain, Where *is* Abel thy brother? And he said, I know not: *Am* I my brother's keeper? 4:10 And he said, What hast thou done? the voice of thy brother's blood crieth unto me from the ground. 4:11 And now *art* thou cursed from the earth, which hath opened her mouth to receive thy brother's blood from thy hand; 4:12 When thou tillest the ground, it shall not henceforth yield unto thee her strength; a fugitive and a vagabond shalt thou be in the earth. 4:13 And Cain said unto the LORD, My punishment *is* greater than I can bear. 4:14 Behold, thou hast driven me out this day from the face of the earth; and from thy face shall I be hid; and I shall be a fugitive and a vagabond in the earth; and it shall come to pass, *that* every one that findeth me shall slay me. 4:15 And the LORD said unto him, Therefore whosoever slayeth Cain, vengeance shall be taken on him sevenfold. And the LORD set a mark upon Cain, lest any finding him should kill him. 4:16 And Cain went out from the presence of the LORD, and dwelt in the land of Nod, on the east of Eden. 4:17 And Cain knew his wife; and she conceived, and bare Enoch: and he builded a city, and called the name of the city, after the name of his son, Enoch. 4:18 And unto Enoch was born Irad: and Irad begat Mehujael: and Mehujael begat Methusael: and Methusael begat Lamech.

## లెమెకు, అతని భార్యలు

19లెమెకు ఇద్దరు స్త్రీలను పెండ్లి చేసికొనెను; వారిలో ఒక దాని పేరు ఆదా రెండవదాని పేరు సిల్లా. 20ఆదా యాబాలును కనెను.
అతడు పశువులు  గలవాడై గుడారములలో నివసించువారికి మూలపురుషుడు.   21 అతని సహోదరుని పేరు యూబాలు.  ఇతడు
సితారాను సానికను వాడుక చేయువారికందరికిని మూలపురుషుడు.  22మరియు సిల్లా తూబల్కయీనను కనెను.  అతడు పదును గల
రాగి పనిముట్లన్నిటిని ఇనుప పనిముట్లన్నిటిని చేయువాడు.  తూబల్కయీను సహోదరి పేరు నయమా. 23లెమెకు తన భార్యలతో –
ఓ ఆదా ఓ సిల్లా, నా పలుకు వినుడి లెమెకు భార్యలారా, నా మాట ఆలకించుడి నన్ను గాయపరచినందుకై ఒక మనుష్యుని చంపితిని
నన్ను దెబ్బ కొట్టినందుకై ఒక పడుచువాని చంపితిని 24ఏడంతలు ప్రతి దండన కయీను కోసరము వచ్చిన యెడల లెమెకు కోసరము
డెబ్బది యేడంతలు వచ్చుననెను. 25ఆదాము మరల తన భార్యను కూడినప్పుడు ఆమె కుమారుని కని–కయీను చంపిన హేబెలునకు
ప్రతిగా దేవుడు నాకు మరియొక సంతానమును నియమించెననుకొని అతనికి షేతు అను పేరు పెట్టెను. 26మరియు షేతునకుకూడ
కుమారుడు పుట్టెను; అతనికి ఎనోషను పేరు పెట్టెను.  అప్పుడు యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది

***Lamech and his wives, The skill of Cain's descendants.:***4:19 And Lamech took unto him two wives: the name of the one *was* Adah, and the name of the other Zillah. 4:20 And Adah bare Jabal: he was the father of such as dwell in tents, and *of such as have* cattle. 4:21 And his brother’s name *was* Jubal: he was the father of all such as handle the harp and organ. 4:22 And Zillah, she also bare Tubal- cain, an instructer of every artificer in brass and iron: and the sister of Tubal-cain *was* Naamah. 4:23 And Lamech said unto his wives, Adah and Zillah, Hear my voice; ye wives of Lamech, hearken unto my speech: for I have slain a man to my wounding, and a young man to my hurt. 4:24 If Cain shall be avenged sevenfold, truly Lamech seventy and sevenfold. 4:25 And Adam knew his wife again; and she bare a son, and called his name Seth: For God, *said she,* hath appointed me another seed instead of Abel, whom Cain slew. 4:26 And to Seth, to him also there was born a son; and he called his name Enos: then began men to call upon the name of the LORD.